www.aksharadarbar.com
బుధవారం 19, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :117 | పేజీలు : 04 | వెల : 05

మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలి

కలెక్టర్ ను కలిసిన కార్పొరేటర్లు 03

21న కేబినెట్ సమావేశం

ఈ నెల 21వ తేదీన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరగనుంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా రుణమాఫీ, రైతుభరోసా విధి విధానాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పంటల బీమా అర్హతలపై మంత్రుల బృందం చర్చించనున్నారని సమాచారం. 03

— అక్షర దర్బార్, హైదరాబాద్

ఎస్సైని సర్వీస్ నుంచి

శాశ్వతంగా తొలగింపు

మల్టీ జోన్ ఐజీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ

03

లా అండ్ ఆర్డర్ కే క్రేజ్

ఆమ్ దాన్ ఉండే ఠాణాలపైనే ఎక్కువ మంది నజర్

- కోరుకున్న చోట పోస్టింగ్ దక్కించుకునేందుకు పోటాపోటీ
- మనీ ఆఫర్, ఖరీదైన బహుమతులతో పాటు ఫారిన్ ట్రిప్స్‌కు రెడీ
- కేటగిరిల వారీగా స్టేషన్లు, సర్కిల్స్ పోస్టింగ్ లకు డిమాండ్
- కొన్ని ఠాణాల్లో సీఐ పోస్ట్ కు రూ.15 లక్షలు, ఎస్సై పోస్ట్ కు రూ. 6 లక్షలు సైతం పలుకుతున్నట్లు టాక్
- పోలీసు శాఖలో పోస్టింగ్ లపై ఆసక్తికర చర్చ

02

పోలీస్ డిపార్ట్ మెంట్ లో పోస్టింగ్ పోరు తారా స్థాయికి చేరింది. కొందరు అధికారులు తాము కోరుకున్న చోట పోస్టింగ్ దక్కించుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, గాడ్ ఫాదర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇందుకోసం మనీ ఆఫర్ చేయడం, ఖరీదైన బహుమతులివ్వడంతోపాటు ఫారిన్ ట్రిప్స్ కు ప్లాన్ చేస్తున్నారని డిపార్ట్ మెంట్‌లో టాక్ వినిపిస్తోంది. పోలీసుశాఖలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, సెంట్రల్ క్రైమ్, సైబర్ క్రైమ్, ఉమెన్ పోలీస్ స్టేషన్లు, స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్సీ విభాగాలున్నాయి. ఇందులో లా అండ్ ఆర్డర్ విభాగం అత్యంత కీలకం. దీంట్లో పనిచేసేందుకే ఎక్కువగా అధికారులు ఆసక్తి కనబరుస్తుంటారు. రాబడి అధికంగా ఉండటంతో పోటీపడుతున్నారు. దీంతో మిగిలిన అన్ని విభాగాల కంటే లా అండ్ ఆర్డర్ విభాగంలో పోస్టింగ్ కోసం పైరవీలు నడుపున్నారు. లా అండ్ ఆర్డర్ విభాగంలో పోస్టింగ్ దక్కనప్పుడు సెకండ్ ఆప్షన్ గా క్రైం లేదా ట్రాఫిక్ విభాగాల్లో పని చేసేందుకు సుముఖత చూపుతున్నారు. ఆమ్ దాన్ ఇచ్చేవిగా ప్రచారంలో ఉన్న ఈ విభాగంలోని పోలీస్ స్టేషన్లను ఏ, బీ కేటగిరీలుగా డిపార్ట్మెంట్ లోని అధికారులు, సిబ్బంది చెప్పుకుంటారు. ఆ ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఠాణాల్లో ఆయా పోలీస్ స్టేషన్ కేటగిరి వారీగా ఉన్నాయి. — అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

మరిన్ని కథనాలు రేపటి సంచికలో..



03

అయ్యో.. మహిళా పోలీస్ !

ఓవైపు పని ఒత్తిడి.. మరోవైపు లైంగిక వేధింపులు

లొంగకపోతే కక్ష సాధింపు చర్యలు

- ఎవరికీ చెప్పుకోలేక కుమిలిపోతున్న వైనం
- తీవ్ర మానసిక ఆందోళనలో కుటుంబాలు
- మితిమీరుతున్న పలువురు సీఐ, ఎస్సైల ఆగడాలు
- తాజాగా కాళేశ్వరం ఎస్సై భవానీసేన్‌పై లైంగిక ఆరోపణలు
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన ఉన్న తాధికారులు
- ఘటనపై సీరియస్ గా స్పందించిన తెలంగాణ సర్కార్
- 311 ఆర్టికల్ ప్రకారం సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు
- వరుస ఘటనలతో డిపార్ట్మెంట్ కు చెడ్డ పేరు

03

ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ స్టేషన్ లోనే మహిళా సిబ్బందికి భద్రత కరువవుతోంది. ఓవైపు తీవ్రమైన పని ఒత్తిడి.. మరోవైపు ఉన్న తాధికారుల లైంగిక వేధింపులతో మహిళా ఎస్సైలు, కానిస్టేబుళ్లు సతమతం అవుతున్నారు. కొందరు అధికారుల వంకర చూపులు, పాడుబుద్ధితో తీవ్ర మానసిక క్షోభకు లోనవుతున్నారు. ఎవరికీ చెప్పుకోలేక లోలోన కుమిలిపోతున్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడే పోలీస్ శాఖలో కూడా మహిళలకు భద్రత లేక ఎప్పుడేం జరుగుతుందో తెలియక కుటుంబాలు బిక్కుబిక్కుమంటున్నాయి. మరోపక్క తమ మాట వినని మహిళా సిబ్బందిపై కొందరు అధికారులు కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఎస్సైలు, సీఐలపై అనేక అవినీతి, వివాహేతర సంబంధాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు అధికారులపై సీపీకి ఫిర్యాదులు సైతం అందుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా జయశంకర్ జిల్లా కాళేశ్వరం ఎస్సై భవానీసేన్ పై లైంగిక వేధింపులు వెల్లువెత్తడం, ఉన్నతాధికారుల విచారణలో నిర్ధారణ కావడంతో ప్రభుత్వం సీరియస్ గా స్పందించింది. ఎస్సైని సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం డిపార్ట్ మెంట్ లో కలకలంరేపుతోంది.

- అక్షర దర్బార్ ప్రత్యేక ప్రతినిధి

లా అండ్ ఆర్డర్‌పై ఇంట్రెస్ట్..!

- ఆమ్ దాన్ ఉండే ఠాణాలపైనే ఎక్కువ మంది నజర్
- కోరుకున్న చోట పోస్టింగ్ దక్కించుకునేందుకు పోటాపోటీ
- మనీ ఆఫర్, ఖరీదైన బహుమతులతోపాటు ఫారిన్ ట్రిప్స్ కు రెడీ
- కేటగిరి వారీగా స్టేషన్లు, సర్కిల్స్ పోస్టింగ్ లకు డిమాండ్
- కొన్ని ఠాణాల్లో సీఐ పోస్టుకు రూ.15 లక్షలు, ఎస్సై పోస్టుకు రూ. 6 లక్షలు సైతం పలుకుతున్నట్లు టాక్
- పోలీసు శాఖలో పోస్టింగులపై ఆసక్తికర చర్చ

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

పోలీస్ డిపార్ట్‌మెంట్ లో పోస్టింగ్ పోరు తారా స్థాయికి చేరింది. కొందరు అధికారులు తాము కోరుకున్న చోట పోస్టింగ్ దక్కించుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, గాడ్‌ఫాదర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇందుకోసం మనీ ఆఫర్ చేయడం, ఖరీదైన బహుమత ులివ్వడంతోపాటు ఫారిన్ ట్రిప్స్‌కు ప్లాన్ చేస్తున్నారని డిపార్ట్‌మెంట్‌లో టాక్ వినిపిస్తోంది. పోలీసుశాఖలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, సెంట్రల్ క్రైమ్, సైబర్ క్రైమ్, ఉమెన్ పోలీస్ స్టేషన్లు, స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్సీ విభాగాలున్నాయి. ఇందులో లా అండ్ ఆర్డర్ విభాగం అత్యంత కీలకం. దీంట్లో పనిచేసేందుకే ఎక్కువగా అధికారులు ఆసక్తి కనబరుస్తుంటారు. రాబడి అధికంగా ఉండటంతో పోటీపడుతున్నారు. దీంతో మిగిలిన అన్ని విభాగాల కంటే లా అండ్ ఆర్డర్ విభాగంలో పోస్టింగ్ కోసం పైరవీలు నడుపున్నారు. లా అండ్ ఆర్డర్ విభాగంలో పోస్టింగ్ దక్కనప్పుడు సెకండ్ ఆప్షన్ గా క్రైం లేదా ట్రాఫిక్ విభాగాల్లో పని చేసేందుకు సుముఖత చూపుతున్నారు. ఆమ్ దాన్ ఇచ్చేవిగా ప్రచారంలో ఉన్న ఈ విభాగంలోని పోలీస్ స్టేషన్లను ఏ, బీ కేటగిరీలుగా డిపార్ట్మెంట్ లోని అధికారులు, సిబ్బంది చెప్పుకుంటారు. ఆ ప్రకారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఠాణాల్లో ఆయా పోలీస్ స్టేషన్ ఏ కేటగిరిలో ఉందంటే..

కమిషనరేట్ పరిధిలో..

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ (సీఐ) స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) గా వ్యవహరించే స్టేషన్లు ఎక్కువగా ఉన్నాయి. వీటిలో శాఖలో ఉన్న ప్రచారం ప్రకారం ఏ కేటగిరీలోనివే అధికం.
'ఏ' కేటగిరిలో : జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, ధర్మసాగర్, మడికొండ, కాజీపేట, హసన్ పర్తి, కేయూసీ, ఇంతేజార్ గంజ్, మట్టెవాడ, పరకాల, ఆత్మకూర్, గీసుకొండ, నర్సంపేట తదితర పోలీస్ స్టేషన్లు ఉండగా, వీటితోపాటు కమిషనర్ పరిధిలో గల సర్కిల్స్ కూడా ఏ కేటగిరీలో ఉన్నాయి.
బీ కేటగిరిలో : సుబేదారి, హనుమకొండ, మిల్స్ కాలనీ, ఏనుమాముల, కమలాపురం ఠాణాలు.

- సబ్ ఇన్ స్పెక్టర్ ఎస్ హెచ్ వో గా వ్యవహరించే పోలీసు స్టేషన్లు

'ఏ' కేటగిరిలో : రఘునాథపల్లి, వర్ధన్నపేట, మామునూ రు, ఐనవోలు, పాలకుర్తి, రాయపర్తి, దేవరుప్పుల, పర్వతగిరి, సంగెం, దామెర, శాయంపేట, నెక్కొండ, లింగాల గణపురం, ఎల్కతుర్తి, ములకనూరు స్టేషన్లు ఉండగా...
'బి' కేటగిరీలో: బచ్చన్నపేట, నర్మెట్ట, చిల్పూరు, వేలేరు కొడకండ్ల, జఫర్ గఢ్, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లు ఉన్నాయి.

మహబూబాబాద్ జిల్లాలో ..

మహబూబాబాద్ జిల్లాలో ఇన్ స్పెక్టర్ ఎస్ హెచ్ ఓగా వ్యవహరిస్తున్న మహబూబాబాద్ పోలీస్ స్టేషన్ తోపాటు ఈ జిల్లాలోని సర్కిల్స్ 'ఏ' కేటగిరీలోకి రాగా సబ్ ఇన్ స్పెక్టర్లు ఎస్ హెచ్ ఓగా వ్యవహరిస్తున్న మరిపెడ, తొర్రూరు, కురవి, కేసముద్రం, గూడూరు, నెల్లికుదురు, డోర్నకల్ ఠాణాలు ఏ కేటగిరీలో ఉన్నట్లు ప్రచారంలో ఉంది. ఇక బీ కేటగిరీ ఠాణాలు గార్ల, బయ్యారం, సిరోల్, కొత్తగూడ, పెద్ద వంగర, చిన్నగూడూరు తదితర పోలీస్ స్టేషన్లు.

ములుగు జిల్లాలో...

ములుగు జిల్లాలో ఇన్ స్పెక్టర్ ఎస్ హెచ్ ఓగా వ్యవహరించే పోలీసు స్టేషన్లు లేవు . ఇక్కడ సర్కిల్స్ అన్నింటినీ 'ఏ' కేటగిరివిగానే భావిస్తారు. సబ్ ఇన్ స్పెక్టర్ ఎస్ హెచ్ వోగా వ్యవహరిస్తున్న ములుగు, పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం (నూగూరు), పోలీస్ స్టేషన్లు ఏ కేటగిరీలోకి వస్తుండగా బీ కేటగిరీలో వెంకటాపురం, కన్నాయిగూడెం, పేరూరు తదితర పోలీస్ స్టేషన్లు ఉన్నాయని ప్రచారం.

భూపాలపల్లి జిల్లాలో..

భూపాలపల్లి జిల్లాలో ప్రస్తుతం ఇన్ స్పెక్టర్ ఎస్ హెచ్ ఓ గా వ్యవహరిస్తున్న భూపాలపల్లి పోలీస్ స్టేషన్ తోపాటు చిట్యాల, కాటారం, మహాదేవపూర్ సర్కిల్స్ 'ఏ' కేటగిరి కాగా సబ్ ఇన్ స్పెక్టర్ ఎస్ హెచ్ ఓగా వ్యవహరిస్తున్న కాళేశ్వరం, మహాదేవపూర్, కాటారం, గణపురం, రేగొండ పోలీస్ స్టేషన్లు 'ఏ' కేటగిరీలో ఉండగా, బీ కేటగిరీలో.. మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, కొయ్యూరు, మహాముత్తారం, పలిమల పోలీస్ స్టేషన్లు ఉన్నట్లు చెప్పుకుంటున్నారు.

ఎందుకింత డిమాండ్..?

నేషనల్ హైవేపై, పట్టణంలో ఉండటం, పరిధి ఎక్కువ కలిగి, రియల్ ఎస్టేట్ బిజినెస్, భూ వివాదాలు, సెటిల్ మెంట్లు, ఇసుక, మట్టి దందా లేదా క్రషర్లు, ఇతర క్వారీలు గానీ ఉండటం, పీడీఎస్ రైస్ అక్రమ వ్యాపారంతోపాటు మద్యం షాపుల ఆదాయం ఉండటం వల్ల ఏ కేటగిరీలోని పోలీస్ స్టేషన్లకు అధిక డిమాండ్ ఉంది. ఇదిలా ఉంటే.. బీ కేటగిరీలోని ఠాణాల పరిధిలో పీడీఎస్ రైసు, ఇసుక అక్రమ వ్యాపారం, మట్టి దందా, మద్యం షాపులు, ఇతర దందాలు నడుస్తుండటంతో వాటికీ గిరాకి పెరిగింది.

ఏ పోస్టుకు ఎంత వరకంటే..?

ఇన్ స్పెక్టర్ విధులు నిర్వహించే ఏ కేటగిరీలోని ఆయా పోలీసు స్టేషన్, సర్కిల్ లో పోస్టింగ్ కోసం రూ.8 నుంచి రూ.15 లక్షలు ముట్టజెప్పేందుకు కొందరు ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారంలో ఉంది. బీ కేటగిరీలోని పోలీసు స్టేషన్, సర్కిల్ లో పోస్టింగ్ కోసం కొందరు రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షలు సమర్పించుకోవడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు టాక్. సబ్ ఇన్ స్పెక్టర్ ఎస్ హెచ్ ఓ గా వ్యవహరించే 'ఏ' కేటగిలోని పోలీస్ స్టేషన్ లో పోస్టింగ్ కోసం రూ.3 నుంచి రూ.6 లక్షలు. బీ కేటగిరీలోని స్టేషన్ లో పోస్టింగ్ కోసం రూ.2 నుంచి రూ.4 లక్షలు ఖర్చు పెట్టుకోడానికి అధికారులు వెనుకాడటం లేదని డిపార్ట్‌మెంట్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అసమానతలు రూపుమాపడమే రాహుల్ గాంధీ లక్ష్యం

అక్షర దర్బార్ , మేడ్చల్ /కాప్రా/జవహర్ నగర్ : అసమానతలు రూపుమాపడమే రాహుల్ గాంధీ లక్ష్యమని, దేశంలో ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాడే ధీరుడని మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి గుప్తా శ్రీనివాస్ అన్నారు. ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొనని ప్రధాన చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, యువజన విభాగం అధ్యక్షుడు వినయ్ కుమార్, మిట్టుయాదవ్, సదానందం, వెంకటేశ్వర్లు, మహిళా విభాగం కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు

మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలి

- కలెక్టర్ ను కలిసిన కార్పొరేటర్లు

అక్షర దర్బార్, హనుమకొండ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తీరాలనే లక్ష్యంతో పలువురు కార్పొరేటర్లు ముందుకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సమావేశమైన కార్పొరేటర్లు బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్యను కలిసి మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన కార్పొరేటర్లలో 22 మంది ఉన్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా మేయర్ పై కార్పొరేటర్లు జిల్లా కలెక్టర్ కు కొన్ని అంశాలపై ఫిర్యాదు కూడా చేసినట్లు సమాచారం. సుధారాణికి బల్దియా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసే అర్హత కూడా లేదని కలెక్టర్ ను కలిసిన కార్పొరేటర్లు పేర్కొన్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ పార్టీని వీడి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాసం తీర్మానం అంశం ప్రస్తుతం రాజకీయంగా ఆసక్తి రేపుతుంది.

సింగరేణి కార్మికుడు మృతి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ సమీపంలో ఉన్న జామాయిల్ ప్లాంటేషన్ లో ఓ సింగరేణి కార్మికుడు అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగు చూసింది మృతుడు భూపాలపల్లి ఏరియా కేటీకే ఓపెన్ కాస్టు_3 గనిలో పనిచేస్తున్న ఏం కృష్ణగా పోలీసులు గుర్తించారు మృతుడికి ముగ్గురు కుమారులు ఉన్నారు కేసు నమోదు చేసుకొని భూపాలపల్లి పోలీసులు పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు

సాంద్ర పద్ధతిలో సాగు చేయాలి

అక్షర దర్బార్, మల్హర్: పత్తి అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తే దిగుబడి బాగా వస్తోందని మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస రాజు అన్నారు. బుధవారం మండలంలోని నాచారం, ఆన్ సాన్ పల్లి గ్రామాల్లో సాంకేతిక వ్యవసాయ అధికారి ముంజ మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి మనిషా, రైతులతో కలిసి దుక్కుల్లో విత్యనాలు విత్తే ప్రదేశాల్లో క్షేత్ర స్థాయిలో ప్రత్తి చేనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడారు విత్తనం మొలక వచ్చే వర్షపాతం నమోదు అయినందున, త్వరగా ప్రత్తి విత్తనాలు విత్తుకోవాలని సూచించారు. ప్రత్తిని అధిక సాంద్రత పద్దతిలో విత్తుకోవడం వలన మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడి పొందవచ్చు అని తెలిపినారు.

అయ్యో.. మహిళా పోలీస్ !

- ఓవైపు పని ఒత్తిడి.. మరోవైపు లైంగిక వేధింపులు
- లొంగకపోతే కక్ష సాధింపు చర్యలు
- ఎవరికీ చెప్పుకోలేక కుమిలిపోతున్న వైనం
- తీవ్ర మానసిక ఆందోళనలో కుటుంబాలు
- మితిమీరుతున్న పలువురు సీఐ, ఎస్సైల ఆగడాలు
- తాజాగా కాళేశ్వరం ఎస్సై భవానీసేన్ పై లైంగిక ఆరోపణలు
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన ఉన్నతాధికారులు
- ఘటనపై సీరియస్ గా స్పందించిన తెలంగాణ సర్కార్
- 311 ఆర్టికల్ ప్రకారం సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు
- వరుస ఘటనలతో డిపార్ట్ మెంట్ కు చెడ్డ పేరు

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ స్టేషన్‌లోనే మహిళా సిబ్బందికి భద్రత కరువవుతోంది. ఓవైపు తీవ్రమైన పని ఒత్తిడి.. మరోవైపు ఉన్నతాధికారుల లైంగిక వేధింపులతో మహిళా ఎస్సైలు, కానిస్టేబుళ్లు సతమతం అవుతున్నారు. కొందరు అధికారుల వంకర చూపులు, పాడుబుద్ధితో తీవ్ర మానసిక క్షోభకు లోనవుతున్నా రు. ఎవరికీ చెప్పుకోలేక లోలోన కుమిలిపోతున్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడే పోలీస్‌శాఖలో కూడా మహిళలకు భద్రత లేక ఎప్పుడేం జరుగుతుందో తెలియక కుటుంబాలు బిక్కుబిక్కుమం టున్నాయి. మరోపక్క తమ మాట వినని మహిళా సిబ్బందిపై కొందరు అధికారులు కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఎస్సైలు, సీఐలపై అనేక అవినీతి, వివాహేతర సంబంధాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు అధికారులపై సీపీకి ఫిర్యాదులు సైతం అందుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా జయశంకర్ జిల్లా కాళేశ్వరం ఎస్సై భవానీసేన్‌పై లైంగిక వేధింపులు వెల్లువెత్తడం, ఉన్నతాధికారుల విచారణలో నిర్ధారణ కావడంతో ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఎస్సైని సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం డిపార్ట్‌మెంట్‌లో కలకలంరేపుతోంది.

వరుస ఘటనలు..

కొత్తగా పోలీస్ ఉద్యోగంలోకి వచ్చే మహిళా ఎస్సైలు, కానిస్టేబుళ్లను పలువురు సీఐలు, ఎస్సైలు టార్గెట్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విధులు ముగించుకుని వెళ్లినప్పటికీ తరుచూ ఫోన్లు చేసి వంకరగా మాట్లాడుతూ వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ మానుకోట జిల్లాలో ఓ ట్రైనీ మహిళా ఎస్సైని విధుల పేరుతో అర్ధరాత్రి ఓ ఎస్సై తన వాహనంలో తీసుకెళ్లి లైంగికదాడికి యత్నించినట్లు స్వయంగా బాధితురాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. గతేడాది గీసుగొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్ వెంకటేశ్వర్లు, దామెర ఎస్సై ఏ హరిప్రియ వ్యవహారం రచ్చకెక్కడంతో వీరిద్దరినీ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. సుబేదారి ఎస్సై పీ పున్నంచందర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. తాజాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఎస్సై భవానీసేన్‌పై లైంగిక వేధింపుల కేసు కలకలం రేపింది. తన పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్‌ను లైంగిక వేధింపులకు గురి చేసినట్లు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసిన ఉన్నతాధికారులు ఎస్ఐ భవాని సేన్ పై వేటు వేశారు. వరుస ఘటనలతో డిపార్ట్‌మెంట్‌లో మహిళా సిబ్బంది భద్రత మరోమారు చర్చనీయాంశం అవుతోంది.

కీచక ఎస్సై భవానీసేన్ పై వేటు..

కాళేశ్వరం ఎస్సై భవానీసేన్‌కు స్త్రీలోలుడిగా, కామాంధుడిగా డిపార్ట్‌మెంట్‌లో పేరుంది. ఆయన ఎక్కడ విధులు నిర్వహించినా అక్ డ మహిళా సిబ్బందితో అమర్యాదగా, వంకరగా మాట్లాడుతాడనే టాక్ ఉంది. గతంలో ఆదిలాబాద్ జిల్లాలో ఎస్సైగా పనిచేసిన సమయంలో స్టడీ మెటీరియల్ ఇప్పిస్తానని ఓ యువతిని నమ్మించి స్టేషన్‌కు తిప్పించుకుని లైంగికంగా వేధించారనే ఆరోపణలు ఉన్నాయి. సదరు యువతి ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులు ఎస్సైపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈక్రమంలోనే కాళేశ్వరం ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న భవానీసేన్ తన తీరు మార్చుకోలేదు. ఇక్కడ కూడా స్టేషన్‌కు వచ్చే మహిళలతో అసభ్యంగా మాట్లాడటం, స్టేషన్‌లో విధులు నిర్వహించే మహిళా సిబ్బందిపై వేధింపులకు గురిచేయడం పరిపాటిగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా తన స్టేషన్‌లో విధులు నిర్వహించే మహిళా కానిస్టేబుల్‌పై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులు నిన్న రాత్రి ఎస్సైని అరెస్ట్ చేసి విచారణ జరిపారు. ఆరోపణలు నిర్ధారణ కావడంతో ఎస్సైపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేశారు. మరోపక్క కాళేశ్వరం ఎస్సై భవాని సేన్‌పై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఎస్సై భవాని సేన్ ను సర్వీస్ నుంచి డిస్మిస్ చేస్తూ ఉత్తేర్వులు జారీ చేసింది. పూర్తిస్థాయి విచారణలో భాగంగా ఉన్నతాధికారులు నిన్ని రాత్రి ఎస్సై వద్ద నుంచి సర్వీస్ రివాల్వర్ స్వాధీనం చేసుకున్నారు. ఇవాళ 311 ఆర్టికల్ ప్రకారం సర్వీస్ నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం గమనార్హం.

కామవాంఛతో కన్నతండ్రే కాలయముడై

- అమ్మతో చెబుతానని గట్టిగా అరిచినందుకు హత్య
- మియాపూర్ మైనర్ బాలిక హత్యపై వీడిన మిస్టరీ
- నిందితుడు మరిపెడ మండలం నుంచి మియాపూర్ కు వలస

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మియాపూర్‌లో కలకలం రేపిన బాలిక అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. మృతురాలు బాలిక పన్నెండేళ్ల మర్డర్ కేసులో ఆమె తండ్రే ప్రధాన సూత్రధారిగా నిర్ధారించారు. కంటికి కనుపాపలా కాపాడాల్సిన కన్న తండ్రే కడతేర్చాడని పోలీసులు తేల్చారు. కామవాంఛతో కన్నతండ్రే కాలయముడై కడతేర్చినట్లు వెల్లడైంది. పోర్న్ వీడియోలు చూడడం, మద్యపానానికి బానిసైన తండ్రి, కుమార్తెను కోరిక తీర్చాలని వేధించాడు. ఆ చిన్నారి నిరాకరించడంతో కోపంతో హతమార్చాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో సీసీటీవీలో నిక్షిప్తమైన దృశ్యాల ఆధారంగా చేపట్టిన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చిందని మియాపూర్ ఏసీపీ నరసింహారావు బుధవారం వివరించారు.

మరిపెడ నుంచి వలస

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలానికి చెందిన నిందితుడు భార్య, కుమార్తెతో కలిసి బతుకుదెరువు కోసం మియాపూర్ ఠాణా పరిధిలోని నడిగడ్డ తండాకు వలసవచ్చారు. ఇక్కడకు వచ్చిన 15 రోజుల్లోనే నిందితుడు పోర్న్ వీడియోలు, మద్యానికి బానిసగా మారి కన్నబిడ్డపై కన్నేశాడు. కామవాంఛతో కర్కశంగా ప్రవర్తించేవాడు. ఈ క్రమంలోనే తన కోరిక తీర్చాలంటూ బాలికపై ఒత్తిడి తెచ్చినట్లు చెప్పారు. దీంతో ఆ బాలిక అమ్మకు చెప్తానని గట్టిగా అరవడంతో నిందితుడు ఈ దారుణానికి పాల్పడ్డాడు. కోపంతో నడిగడ్డ తండా సమీపంలోని పొదల్లోకి తీసుకెళ్లి జుట్టుపట్టి నేల కొసి కొట్టాడని అనంతరం బండరాయితో మోది హత్య చేశాడని ఏసీపీ వివరించారు. అక్కడి నుంచి బయటకు వచ్చిన నిందితుడు బాలిక చనిపోయిందా లేదా అని చూసేందుకు హత్య జరిగిన ప్రదేశానికి వెళ్లి నిర్ధారించుకున్నాడని ఏసీపీ పేర్కొన్నారు. ఇలా వ రుసగా మూడు రోజులపాటు బాలిక మృతదేహాన్ని చూడడానికి ఘటనాస్థలానికి వెళ్లాడన్నారు. కానీ హత్య చేసిన రోజే తన కూతురు కనిపించడం లేదని నిందితుడు భార్యతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో తండ్రి బాలిక మృతదేహం లభ్యమైన ప్రదేశానికి వెళ్లడం సీసీటీవీ గమనించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయటపెట్టాడు. వారం రోజుల పాటు అసలు విషయం చెప్పకుండా దాచిపెట్టాడని ఏసీపీ తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు కోర్టులో హాజరు పరచనున్నారు. కామం మత్తులో కన్న కుమార్తెపైనే ఇలాంటి దారుణానికి ఒడిగట్టిన నీచుడ్ని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి.

21న కేబినెట్ సమావేశం

అక్షర దర్బార్, హైదరాబాద్:

ఈ నెల 21వ తేదీన రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరగనుంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా రుణమాఫీ, రైతుభరోసా విధి విధానాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పంటల బీమా అర్హతలపై మంత్రుల బృందం చర్చించనున్నారని సమాచారం

ఎస్సైని సర్వీస్ నుంచి శాశ్వతంగా తొలగింపు

- మల్టీ జోన్ ఐజీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ

అక్షర దర్బార్, మహదేవ్ పూర్:మహిళా పోలీస్ కానిస్టేబుల్ పై లైంగిక దాడులకు పాల్పడినందు భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ ను సర్వీస్ నుంచి శాశ్వతంగా తొలగిస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఏవీ రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్ పై స్టేషన్ ఎస్సై భవాని సేన్ తుపాకీ చూపించి లైంగిక దాడికి పాల్పడినట్లు సదరు మహిళా హెడ్ కానిస్టేబుల్ పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో భూపాలపల్లి ఎస్పీ విచారణ జరిపారు. ఈ విచారణలో ఎస్సై మహిళా హెడ్ కానిస్టేబుల్ పై లైంగిక దాడికి పాల్పడినట్లు నిజ నిర్ధారణ కావడంతో పాటు ఎస్సై భవాని సేన్ గతంలో 2022 జులై మాసంలో లైంగిక వేధింపులకు పాల్పడంతో ఇతనిపై ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది.

సదరు ఎస్సై తన హోదా అడ్డుపెట్టుకొని మరో ముగ్గురు మహిళా పోలీస్ కానిస్టేబుళ్లపై లైంగిక దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో పాటు ఎస్సై తరుచుగా లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడే వ్యవహారం పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట దిగజార్చే విధంగా ఉండడంతో ఎస్సైపై ఈ పరిస్థితుల్లో విచారణ చేయడం సరైన నిర్ణయం కాదనే ఆలోచనతో కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ పై ఎలాంటి విచారణ లేకుండానే భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుంచి శాశ్వతంగా తొలగిస్తునట్లు మల్టీ 1జోన్ ఐజీ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.

అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు

- సమాచార శాఖ కమిషనర్ ఉత్తర్వులు

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు బుధవారం ఉత్తర్వలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వల మేరకు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్లు ఆయిన జిల్లా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడిటేషన్ కార్డుల సదుపాయం రాష్ట్ర సమాచార శాఖ కల్పిస్తున్నది. ఆ గడువు ప్రస్తుత జూన్ 30తో ముగిస్తుండగా, గడువు తేదీని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఆ ఉత్తర్వులలో తెలిపారు.

అర్హులకే ఇంటి స్థలాలను కేటాయించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తుల నిరసన

నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

అక్షర దర్బార్, కేసముద్రం : అసలైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలను కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట భూక్యారం తండాకు చెందిన గ్రామస్తులు బుధవారం నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 2008 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేసముద్రం మండలం విలేజ్ కేసముద్రం శివారులోని 399 గల సర్వే నెంబర్ లో నిరుపేదలైన 36 మందికి 100 చదరపు గజాల ఇండ్ల పట్టాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. కేటాయించిన వారిలో కొంతమంది ఇండ్లను నిర్మాణం చేసుకున్నారని,మరికొంతమంది గుడిసెలు వేసుకున్నారని పేర్కొన్నారు.కొన్ని రోజుల తర్వాత బీభత్సమైన గాలి తుఫానుల కారణంగా వేసుకున్న గుడిసెలు కూలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత గద్దెనెక్కిన అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అట్టి స్థలంలో ఉన్న నిర్మాణాలన్నింటిని కూల్చివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో అధికారులు జెసిబి సహాయంతో నిర్మాణాలన్నింటినీ కూల్చి వేశారని తెలిపారు.మాకు కేటాయించిన స్థలంలో మళ్లి 2016 సంవత్సరంలో ఇండ్లను నిర్మించడానికి వెళ్తే అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని పేర్కొన్నారు.ఇదే గ్రామానికి చెందిన ఓ బిఆర్ఎస్ కార్యకర్త లోకాయుక్తకు వెళ్లి ఫిర్యాదు చేయడం వల్ల మీకు కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేయడం జరిగిందని అధికారులు వెల్లడించారు.దింతో పలుమార్లు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదన్నారు.2023 సంవత్సరంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 44 మంది అనర్హులకు మాకు కేటాయించిన స్థలాన్ని వారికి కేటాయించారని తెలిపారు.దింతో అసలైన లబ్ధిదారులందరూ కలిసి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ధర్నాలు రాస్తారోకలు చేశామని పేర్కొన్నారు.పార్టీలకతీతంగా నిరుపేదలను గుర్తించి సెంటు భూమిలేని వారికి 399 గల సర్వే నెంబర్ లో ఇంటి స్థలాలను కేటాయించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల యాకూబ్, రమేష్, ములావత్ నరేష్, భూక్య దేవేందర్, సురేష్ పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన డీసీపీలు

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఇద్దరు డీసీపీలు బాధ్యతలు చేపట్టారు. సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా 2007 సంవత్సరంలో గ్రూప్ 1 అధికారి హోదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టి కాగజ్ నగర్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏసీపీగా పనిచేసి, అదనపు ఎస్పీగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేసి, ఎస్పీగా రైల్వే విభాగంలో విధులు నిర్వహించారు. వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ కూడా బుధవారం బాధ్యతలు చేపట్టారు. 2010 గ్రూప్– 1 అధికారి హోదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్ర నాయక్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సీసీఎస్ ఏసీపీగాను, ములుగు, మహబూబాబాద్ డీఎస్పీగా పని చేసి అదనపు ఎస్పీగా పదోన్నతిపై భూపాలపల్లి జిల్లాకు వెళ్లారు. అక్కడి నుండి ఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీగా పనిచేసారు.

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ శ్రీనివాస్

ప్రగతి పనులతో.. పచ్చదనానికి పెద్దపీట వేస్తాం

అక్షర దర్బార్, మేడ్చల్ /కాప్రా / జవహర్ నగర్ : జవహర్ నగర్ ను ప్రగతి పనులతో మెరిపించి పచ్చదనానికి పెద్దపీట వేస్తామని మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి మాట్లాడుతూ కార్పొరేషన్ లో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం రూ. 20లక్షలతో భూగర్భ డ్రైనేజీ, బోరు మోటార్లు, సీసీ రోడ్డు ప్యాచ్ వర్కులకు బడ్జెట్ ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి , ఆర్వో ప్రభాకర్ యాదవ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ కౌశిక్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ ఏఈ ఎరన్న, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

అక్షర దర్బార్, నల్లబెల్లి : పెళ్లయిన మూడు నెలలకే వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ఈర్ల రమేష్, రమ దంపతుల కూతురు వైష్ణవి (26) ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన రెడ్డి ప్రశాంత్ తో మూడు నెలల క్రితం వివాహం జరిపించారు. అత్తగారింటి వేధింపులు భరించలేక మంగళవారం పుట్టింటికి వచ్చిన వైష్ణవి బుధవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో నర్సంపేట ఏరియా హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినట్లు తెలిపారు.

కేసముద్రంలో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో పార్టీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ.. కేసముద్రం మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తనిఖీలు ముమ్మరం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రైతులు పంటసాగుకు సమాయత్తం అవుతున్నారని, నకిలి విత్తనాల బెడదను అరికట్టేందుకు టాస్క్ ఫోర్సు టీములు తనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో వ్యవసాయ, ఉద్యాన, విద్యా, ఎస్సీ అభివృద్ధి, ఎస్సీ కార్పోరేషన్, గిరిజన సంక్షేమ, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2,43,240 ఎకరాల్లో వరి, పత్తి, మిరప తదితర పంటలు సాగవుతున్నాయని, రైతులకు ఎరువులు, విత్తనాలు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లాలో 45 వ్యవసాయ క్లస్టర్లు, 45 రైతు వేదికలున్నాయని, విత్తనాలు ఎంపికలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. 11 సహకార సంఘాల సొసైటీలు, 24 ఆగ్రోస్, 42 డిసిఎంఎస్ సొసైటీల ద్వారా రైతులకు ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 31 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని తెలిపారు. 10 మండలాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగవుతున్నదని, ఈ సంవత్సరం 625 ఎకరాల్లో పామాయిల్ సాగుకు గుర్తించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 265 పాఠశాలల్లో మరమ్మత్తు పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 65 పాఠశాలల్లో పనులు పూర్తి కాగా మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. పనులు పూర్తి చేయుటలో ఎందుకు జాప్యం జరిగిందని, 25 శాతం నిధులు కూడా ముందస్తుగానే మంజూరు చేశామని పర్యవేక్షణ చేయాలని డిఈఓను ఆదేశించారు. పాఠశాలల్లో చాలా ప్రాధాన్యత పనులు ఎందుకు నత్తనడకన జరుగుతున్నాయని, గురువారం సమీక్ష నిర్వహిస్తామని సమగ్ర నివేదికలతో హాజరు కావాలని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యాన వనశాఖ అధికారి సంజీవరావు, ఎస్సీ అభివృద్ధి అధికారి సునిత, మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరావు, డిఈఓ రాంకుమార్, ఎస్సీ కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కలెక్టర్ రాజీవ్ శర్మను బుధవారం మంజూరు నగర్ ఆర్ అండ్ బి అతి గృహంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్కు ఎమ్మెల్యే పూలమొక్క అందించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ని నర్సంపేట నియోజకవర్గం బిజెపి నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గారు, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ గారు, ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోత్ రాజు యాదవ్ గారు, నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి గారు, పట్టణ కౌన్సిలర్స్ జుర్రు రాజు యాదవ్ గారు, లునావత్ కవిత – వీరన్న గారు, బోడ గొల్యా నాయక్ గారు, మహ్మదాపురం పీఏసీఎస్ చైర్మన్ పాలడుగుల జీవన్ గారు,పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, వివిధ మోర్చా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు